క్లుప్తంగా

గోశాలలకు దాణా వితరణ



దాణా అందజేస్తున్న సమితి ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: మాఘ బహుళ అమావాస్య సందర్భంగా శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పలు గోశాలలకు దాతల సహకారంతో రూ.52 వేల విలువైన దాణాను శుక్రవారం వితరణగా అందజేశారు. సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పెనుగొండ సాయికుమార్, సుంకర యల్లారావు, మోతుకూరి భద్రయ్య, జంగిలి రమణ, కుమ్మరికుంట్ల మరళి, వంగవీటి శ్రీనివాసరావు, రమేష్, సీహెచ్ పవన్, డోకుపర్తి నాగేశ్వరరావు, దాతలు ప్రసాద్, అర్వపల్లి పుల్లారావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం..



బియ్యం అందజేస్తున్న లక్ష్మణ్

ఖమ్మంవన్‌టౌన్: నగరానికి చెందిన దయ్యాల శ్రీనివాస్ ఇటీవల మరణించగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ ఓబీసీ సెల్ నగర చైర్మన్ బాణాల లక్ష్మణ్ శుక్రవారం బియ్యం వితరణగా అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

పుస్తెలు, మెట్టెలు..



వితరణ చేస్తున్న ఐవీఎఫ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన యువతి వివాహానికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టూరిజం శాఖ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా ఉప్పల్ ఫౌండేషన్ తరఫున పుస్తెలు, మెట్టెలు, చీర పంపిణీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఖమ్మం ఐవీఎఫ్ కార్యాలయంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షులు, వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పసుమర్తి రామ్మోహన్‌రావు, సభ్యులు గుంటుపల్లి దివాకర్ గుప్తా, కురువెళ్ల కాంతారావు, బచ్చు మురళీకృష్ణ, హరిబాబు, ఆకుల సతీష్, ఆత్మకూరు వెంకట రామారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి..



సామగ్రి పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంనగర్‌లో ఉన్న తెలంగాణా మైనార్టీల రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ నేలకొండపల్లి బాలుర కళాశాల విద్యార్థులకు యునైట్ వన్ సేవా సొసైటీ అధ్యక్షుడు కె.నీల్‌కుమార్ పరీక్ష ప్యాడ్లు, స్కేళ్లు తదితర సామగ్రి పంపిణీ చేశారు. సీఐడీ సీఐ సీహెచ్ హనోక్ ఉన్నారు.

ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని రమణగుట్టలో ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమిస్తున్నారని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు అన్నారు. శుక్రవారం రమణగుట్టలో పర్యటించిన నాగరాజు మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే కమ్యూనిటీ హాల్‌కు కేటాయించిన భూమిలో ఇతర నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. రమణగుట్టలో ఆక్రమణలను అడ్డుకోవాలని, ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

బస్‌డ్రైవర్లకు అన్యాయం జరిగితే ఊరుకోం

ఖమ్మంమయూరిసెంటర్: టీజీఎస్ ఆర్టీసీ చేపట్టిన కాంట్రాక్ట్ పద్ధతి డ్రైవర్ల నియామకంలో హైర్ బస్సు డ్రైవర్లకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సంఘ కార్యాలయంలో హైర్ బస్సుడ్రైవర్ల సమావేశం నిర్వహించి అనంతరం ఆర్ఎం సరిరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ... సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో హైర్ బస్సు డ్రైవర్ల సర్టిఫికెట్లను పరిశీలించకపోవడం దారుణమన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో హైర్ బస్సు డ్రైవర్లను ఎందుకు తీసుకోరో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయణ, యూనియన్ అధ్యక్షులు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్, కార్యదర్శులు దాసరి వీరన్న, తుమ్మ వేణు తదితరులు పాల్గొన్నారు.

జనావాసాల్లోనే వాహనాలు

లారీ డ్రైవర్లు, సిబ్బంది ప్రవర్తనతో బెంబేలు

- మద్యం మత్తులో ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలు
- బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న జనం



ఏదులాపురం క్రాస్‌రోడ్డు వద్ద జనావాసాల నడుమ నిలిపి ఉంచిన లారీలు

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్ రోడ్డు ఏరియాలో ప్రజలు ముఖ్యంగా మహిళలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఏరియాలోని జనావాసాల్లో ట్రాన్స్‌పోర్టు లారీలు, లారీల సిబ్బంది వ్యవహరిస్తున్న ప్రవర్తనతో సమీపంలోని కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. వెంపటినగర్‌కు సమీపంలో ఉన్న కాలనీ వాసులు ప్రతీ నిత్యం తమ ఇళ్ల నుండి బయటకు వెళ్లాలంటే ఈ వాహనాలను దాటుకుని వెళ్లాల్సిందే. ప్రధానంగా పగలు కూడా ఒంటరిగా మహిళలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

అసాంఘిక కార్యకలాపాలు..

ఇక ఏదులాపురం స్టేజీ నుండి నాయుడుపేట బైపాస్ వరకు రాత్రి వేళల్లో పలు అసాంఘిక కార్యకలాపాలు నిత్యకృత్యంగా జరుగుతూనే ఉంటాయి. బైపాస్ రోడ్‌లోని పెట్రోల్ బంక్‌ల సమీపంలో ఓ కిల్లీ కొట్టులో గంజాయి అమ్ముతూ ఓ మహిళ పోలీసులకు పట్టుబడిన సంగతి తెలిసిందే. అంటే మొత్తం మీద బైపాస్ రోడ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే విషయం జరిగిన సంఘటనలను బట్టి యదార్థమని తెలుస్తోంది. వీటన్నింటి ఫలితంగా సమీపంలో నివాసముంటున్న కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై రూరల్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు కల్పించుకొని కాలనీకి సమీపంలో లారీలు నిలపకుండా రాత్రివేళల్లో పెట్రోలింగ్ పెంచాలని కోరుతున్నారు.

ఖాళీ ప్రదేశాలు ఎక్కువగా ఉండటంతో..

వరంగల్ క్రాస్ రోడ్డు ఏరియా పరిధిలో ఖాళీ ప్రదేశాలు, వెంచర్లు ఉండటంతో ఇతర రాష్ట్రాల నుంచి భారీ లారీలు వచ్చి ఆగుతుంటాయి. రాత్రి వేళల్లో లారీ డ్రైవర్లు, సిబ్బంది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, కాలనీ సమీపంలోని వెంచర్లలో మద్యం తాగడం, ఘర్షణలకు దిగుతున్నారు. మద్యం మత్తులో వెర్రికేకలు వేయడం, అరుపులు కేకలతో ఈప్రాంతమంతా భయంకరంగా ఉంటోంది. ఆ సమయంలో ఒంటరిగా ఎవరైనా బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అర చేతిలో పెట్టుకుని వెళ్లాల్సిందే. ఏదైనా చెబుదామంటే బయట రాష్ట్రాల నుండి వచ్చే వారు కావడంతో వారికి ఎలా చెప్పాలో అర్థం కాక, ఒక వేళ సాహసించి చెబితే దాడి చేస్తారేమోనని స్థానికులు భయకంపితులవుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఇదే సమస్యపై లారీ డ్రైవర్లను మందలించిన వారిపై దాడులకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయి.

డ్రైవర్ల ప్రవర్తనతో ఇబ్బంది

రాత్రి వేళల్లో మా కాలనీకి సమీపంలో లారీలు ఆపడం, అక్కడే వారు వింతగా ప్రవర్తించడంతో మహిళలు ఇంటి నుండి బయటకు రావాలంటేనే భయకంపితులవుతున్నారు. ఖమ్మంలో పనులు ముగించుకొని రాత్రి సమయంలో ఒంటరిగా ఈప్రాంత నుండే కాలనీకి రావాల్సి ఉంటుంది. ఆ సమయంలో ఆకతాయిలు ప్రవర్తించే తీరుతో బెంబేలెత్తే పరిస్థితి నెలకొంది. – రాంబాబు, ఏదులాపురం

పెట్రోలింగ్ నిర్వహించాలి

రాత్రి వేళల్లో ఈ ప్రాంతంలో పలువురు మద్యం సేవించడం, అరుపులు, కేకుల వేయడంతో అసలు ఏంజరుగుతుందో అర్థంకాక భయపడాల్సి వస్తుంది. అర్ధరాత్రి దాకా కాలనీ పక్కనే ఉన్న వెంచర్‌లో గుంపులు గుంపులుగా బండ్లు వేసుకొని రావడం అక్కడ తాగడం ఘర్షణలకు పాల్పడుతున్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలి.

– పుష్ప, బైపాస్‌రోడ్

పాతకాల్వకు వారబంధి ఎత్తివేయాలి



పాలేరు కాల్వ వద్ద నాయకులు

కూసుమంచి: పాలేరు పాత కాల్వ (చిన్న కాల్వ)కు వారబంధిని ఎత్తివేయాలని తెలంగాణా రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాయకులతో కలిసి కాల్వను, రిజర్వాయర్‌ను పరిశీలించారు. పాలేరు చెరువును రిజర్వాయర్‌గా మార్చేటప్పుడు పాలేరు కాల్వకు నీరు అందించిన తరువాతనే ఎడమ కాలువకు నీరు అందించాలనే నిబంధన ఉందని, పాలకుల నిర్లక్ష్యంతో వారబంధి విధానం పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, నాయకులు మల్లెల సన్మంతరావు, ఎడవెల్లి రమణారెడ్డి, పందిరి వీరారెడ్డి, కుటుంబరావు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగికి విరమణ తప్పనిసరి

కామేపల్లి: విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని ఎంఈఓ వెంకట్ అన్నారు. శుక్రవారం నెమలిపురితండా ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మేక జయమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా కాంప్లెక్స్ పరిధిలోని గోవింద్రాల హైస్కూల్‌లో ఆమెను సత్కరించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వై.వెంకటేశ్వరరావు, కాంప్లెక్స్ హెచ్ఎం నాగేశ్వరరావు, సెక్రటరీ జి.లింగానాయక్, వెంకన్న, దేవాసింగ్, బుజ్జి ఉన్నారు.

ఉపాధ్యాయుడు కోటయ్యకు..



కోటయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలాయపాలెం: మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కోటయ్య పదవీ వీడ్కోలు కార్యక్రమంలో ఆయన్ను సన్మానించారు. ఉపాధ్యాయులు అనుమతీదేవి, రాజకీయ నాయకులు ఉన్నారు.

బ్యాంక్ సిబ్బంది నిరసన

నేలకొండపల్లి: సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ ఎదుట సిబ్బంది నిరసన చేపట్టారు. ఉద్యోగుల కొరత తీర్చాలని, 5 డేస్ బ్యాంకింగ్‌ని త్వరలోనే అమలు చేయాలని కోరారు. బ్రాంచి మేనేజర్ బీ.వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ సత్య, సర్వీస్ మేనేజర్ యూనియన్ ప్రతినిధులు నరసింహారావు, వర్షిత్, స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు.

రేపు 'నచికేత' ప్రదర్శన

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 'నచికేత' నాటికను ప్రదర్శించనున్నట్లు నెలనెలా వెన్నెల నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, కె.దేవేంద్ర, డాక్టర్ నాగబత్తిని రవి, వేల్పుల విజేత, వేముల సదానందం, నామా లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఆకెళ్ల శివప్రసాద్ రచించిన ఈ నాటికకు ఆచార్య కోట్ల హనుమంతరావు దర్శకత్వం వహించగా, హైదరాబాద్‌కు చెందిన రసరంజని కళాబృందం బాధ్యులు ప్రదర్శన ఇస్తారని వెల్లడించారు. అలాగే, హైదరాబాద్ దాశరథి థియేటర్స్ ఆధ్వర్యాన రూపొందించిన 400 లఘుచిత్రాల ప్రదర్శన కూడా ఆదివారం సాయంత్రం 5 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉంటుందని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం..

కూసుమంచి: మండలంలోని గట్టుసింగారం గ్రామంలో ఆదివారం జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు శిబిరం కొనసాగుతుంద పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయటం జరుగుతుందన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

కూసుమంచి: కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ఉపేందర్, సుధాకర్‌రెడ్డి, నాగార్జున పాల్గొన్నారు.

టైలర్లు ఐక్యంగా ఉండాలి..

కామేపల్లి/ నేలకొండపల్లి/ ఖమ్మంగాంధీచౌక్: టైలర్లు అందరూ ఐక్యంగా ఉండాలని టైలర్స్ యూనియన్ సంఘం నాయకులు అన్నారు. ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం టైలర్ల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ సృష్టికర్త విలియం హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టైలర్లను సన్మానించారు.



కామేపల్లిలో..



నేలకొండపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు



ఖమ్మంగాంధీచౌక్: టైలర్లకు సన్మానం

నేడు సరఫరాకు అంతరాయం

ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: నగరంలోని 132కెవి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా నేడు (శనివారం) ఉదయం 8 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఖమ్మం మమత రోడ్ ఏఈ లక్ష్మణ్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మమత రోడ్, రాఘవయ్య నగర్, మధురానగర్, గొల్లగూడెం రోడ్, శ్రీ నగర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అదే విధంగా 33 కేవీ మంచుకొండ ఫీడర్ మరమ్మతుల భాగంగా శనివారం ఉదయం 8 నుంచి 12 వరకు కోటపాడు, చిమ్మపుడి, పాపటపల్లి ఏరియాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని మంచుకొండ ఏఈ సతీష్ తెలిపారు.

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 10 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఖమ్మం డివిజన్ ఆపరేషన్స్ డీఈ నంబూరి రామారావు తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్లు బురహాన్‌పురం, దానవాయిగూడెం, గాంధీచౌక్, ప్రకాష్‌నగర్, ఎన్ఎస్‌పీ క్యాంపు, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి, ఇల్లెందు క్రాస్ రోడ్, రాపర్తినగర్, ఐడీఓసీ రఘునాథపాలెం, కోటపాడు పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

కామేపల్లి: మండలంలోని కామేపల్లి, కొత్తలింగాల, ముచ్చర్ల సబ్‌స్టేషన్లలో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 నుంచి 12 వరకు వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసులు తెలిపారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఖమ్మం సహకారనగర్: జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ అన్నారు. యూనియన్ ఖమ్మం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు, యూనియన్ జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, సామినేని మురారి, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మైస పాపారావు, ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

'తీరు మార్చుకోకపోతే చర్యలు'

ఖమ్మం మామిళ్లగూడెం: టీజేఎస్ జిల్లా కన్వీనర్‌గా చెప్పుకుంటున్న వి.బాబు తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని టీజేఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ సర్దార్ హుస్సేన్, భట్టు రాజేందర్‌నాయక్ తెలిపారు. ఖమ్మంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్ల క్రితం బాబును కన్వీనర్‌గా నియమించినా, గడువులోగా కమిటీలు ఏర్పాటుచేయలేదని చెప్పారు. ఆతర్వాత 200 మంది సభ్యుల సమక్షాన 13 మండలాలతో ఖమ్మం కమిటీలను ఎన్నుకున్నామని తెలిపారు. ఈవిషయాన్ని అందరూ గమనించి బాబు ప్రకటనలను నమ్మొద్దని కోరారు.

కీచక లెక్చరర్‌ను కఠినంగా శిక్షించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన కొందరు అధ్యాపకులు వృత్తికే కళంకం తెస్తున్నారని, ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించారని లెక్చరర్‌ను కఠినంగా శిక్షించాలని వామపక్ష విద్యార్థి, యువజన, మహిళా సంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ధర్నా చేసి, అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో కాంట్రాక్టర్ లెక్చరర్ తీరుపై కలెక్టర్‌కు వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికల రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, జార్జిరెడ్డి పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మంద సురేష్, జిల్లా కార్యదర్శి మస్తాన్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ మహిళ కళాశాలలో అధ్యాపకుడి తీరుపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. లెక్చరర్‌పై చర్యలు తీసుకోవాలని సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి వి.వెంకటేష్ డిమాండ్ చేశారు.

కేఎంసీ సమాచారం..

పదవీ విరమణ చేసిన ఉద్యోగికి సన్మానం



రామపాదం దంపతులను సత్కరిస్తున్న కమిషనర్, తదితరులు

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన సీహెచ్.రామపాదం దంపతులను కమిషనర్ అభిషేక్ అగస్త్య శుక్రవారం సత్కరించారు. ఉద్యోగంలో చేరిన నాటి నుండి బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించిన రామపాదం సేవలను కొనియాడగా, కేఎంసీ వాహనంలో వారిని ఇంటికి పంపించారు. వివిధ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా..

లకారం ట్యాంక్ బండ్‌పై శుక్రవారం స్వచ్ఛ హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, న్యూవిజన్ స్కూల్ ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొని ట్యాంక్‌బండ్ పరిసరాలను శుభ్రం చేశారు.

డివిజన్లలో గ్యాంగ్ వర్క్..

నగరంలోని 8, 14, 36, 39, 50, 52, 57వ డివిజన్లలో గ్యాంగ్ వర్క్ ద్వారా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. డ్రెయిన్లు, రోడ్లు శుభ్రం చేయించడమే కాక రహదారుల వెంట వ్యర్థాలు, మట్టి కుప్పలను తరలించారు. కాగా, 16వ డివిజన్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న వీధి వ్యాపారులకు రూ.2 వేల జరిమానా విధించారు.

ఇళ్ల స్థలాల సమస్యపై పోరాడుతాం



మాట్లాడుతున్న రాంనారాయణ

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై రాష్ట్ర స్థాయిలో పోరాడతామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండల్‌రావు అన్నారు. శుక్రవారం జెడ్పీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులో కీలక శాఖలు అయినప్పటికీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడం బాధకరమన్నారు. నాయకులు వనం వెంకటేశ్వర్లు, మాటేటి వేణుగోపాల్‌రావు, నర్వనేని వెంకట్రావ్, మైసా పాపారావు, సాంబశివరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామ్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న రెవెన్యూ ఆఫీస్ స్వీపర్లు

ఖమ్మం మామిళ్లగూడెం: టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను రెవెన్యూ ఆఫీస్ స్వీపర్లు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెవెన్యూ ఆఫీసుల్లో పనిచేస్తున్న వారికి గతంలో రూ.4,000 జీతం ఇచ్చేవారని ప్రస్తుతం రూ.2,000 జీతం ఇస్తున్నారని అవి కూడా తొమ్మిది నెలలుగా ఇవ్వడం లేదన్నారు. స్వీపర్లు పొన్నపల్లి సుగుణ, అరుణ, మదర్ బీ, లక్ష్మి, వి.బాబు, రామనాథం, రవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలి

నేలకొండపల్లి: మండలంలోని పైనంపల్లి టోల్‌గేట్ వద్ద దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ దివ్యాంగుల జేఏసీ చైర్మన్ పీవీ.చలమయ్య కోరారు. శుక్రవారం టోల్‌గేట్ వద్ద బాధ్యులను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం స్థానిక ఎన్‌జీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో వ్యాపార నైపుణ్యం శిక్షణ పొందిన దివ్యాంగులకు సర్టిఫికెట్లు అందించారు. కొరివి వీరన్న, రామకృష్ణ, పాల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఫిర్యాదు

ఖమ్మం మామిళ్లగూడెం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో గురువారం ఖమ్మం రిక్కా బజారు స్కూల్ దగ్గర టీఎస్‌యూటీఎఫ్ సంబంధించిన సీపీఎం నాయకులు ప్రధాని నరేంద్రమోదీపై అసభ్య పదజాలంతో మాట్లాడారని వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు శుక్రవారం సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇది మంచి పద్ధతి కాదని చెబుతున్న బీజేపీ కార్యకర్తలపై దాడులు చేశారని, పోలీసులు కూడా బీజేపీకి సంబంధించిన టెంట్లను పీకుతూ లాఠీచార్జ్ చేయడంతో పలువురికి గాయాలయ్యాయన్నారు. గాయాలైన బీజేపీ నాయకులతో జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ ఓబీసీ అధ్యక్షులు కోవా లక్ష్మణ్ ఫోన్‌లో పరామర్శించారు. నాయకులు సన్నె ఉదయ ప్రతాప్, జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం, మండల అధ్యక్షుడు కుమిలి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, బాసపాయి, ప్రభాకర్, కొండి సైదులు, హరీష్, రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలు ప్రదర్శనలు నిర్వహించి అలరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



నేలకొండపల్లి: గురుకుల విద్యార్థులు వేసిన ముగ్గు



రఘునాథపాలెం: విద్యార్థులకు అవగాహన



ఖమ్మం సహకారనగర్: సర్వజ్ఞలో ప్రదర్శనలను తిలకిస్తున్న డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్



రెజొనెన్స్ శ్రీనగర్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హార్టికల్చర్ డీడీ మధుసూదన్, డైరెక్టర్లు



మహిళా డిగ్రీ కళాశాలలో..



శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో..